# మాక్ డ్రిల్ తప్పనిసరి



- పరిశ్రమల్లో పటిష్ట భద్రత చర్యలు చేపట్టండి
- సమిష్టి కృషితో ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దండి
- ప్రమాదాలను ముందుగానే గుర్తించే కార్మికులను ప్రోత్సహించండి
- జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ

2

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 5 జనవరి 2025 పేజీలు 8

## విద్యా వ్యవస్థ అభివృద్ధికి

# ఉన్నత సంస్కరణలు



- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్య ప్రణాళిక పునరుద్ధరణకు చర్యలు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి కృషి
- సమాజంలో మహిళలను గౌరవించే పరిస్థితి ఉన్నప్పుడే మహిళలకు రక్షణ ఉంటుంది
- పాఠశాల విద్యలో అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నాం
- రాజకీయాలను ప్రభుత్వ విద్యకు దూరంగా పెట్టాం
- విద్యార్థులు ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి
- జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్ స్థాయికి ఎదగాలి
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వ జూనియర్
- కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి

వివరాలు 3లో...



## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే..

# ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 8 లో





## ఎన్టీటీపీఎస్ కాలుష్య నివారణకు ఐక్యంగా కృషిచేద్దాం..

2



## ముగిసిన యువ కెరటాలు



6లో




## రాష్ట్రంలో తొలిసారిగా ప్రశాంత్ హాస్పిటల్లో విప్లవాత్మకమైన వాటర్ వేపర్ థెరపీ




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రోస్టేట్ సమస్యలకు అందుబాటు లోకి వచ్చిన విప్లవాత్మక చికిత్సా విధానం రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీని రాష్ట్రంలో ప్రప్రథమంగా నగరంలోని ప్రశాంత్ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకొచ్చారు. చాలా ఎక్కువమందిలో ఉండే సమ స్య అయిన ప్రోస్టేట్ ఎన్లార్జ్మెంట్ కు ఇప్పటికే పలు రకాల చికిత్సలు అందు బాటులో ఉన్నాయి. కొన్నాళ్ళు మందులు వాడటం, ఆ తర్వాత శస్త్రచికిత్స చేయడం లేదా సమస్యను గుర్తించిన వెంటనే కూడా శస్త్రచికిత్స చేస్తారు. అయితే.. ఇలా మందులు వాడినా, శస్త్రచికిత్స చేసినా కూడా చాలామం దిలో అంగ స్తంభన లేకపోవడం, వీర్య స్ఖలనం సరిగా కాకపోవడం లాంటి సమస్యలు కొనసాగవచ్చు. ముఖ్యంగా 40-60 ఏళ్ల వయసులోనే ప్రోస్టేట్ సంబంధిత సమస్యలు వచ్చినవారికి ఈ రెండు రకాల చికిత్సల్లో ఏది చేసినా ఫలితం ఉండకపోవచ్చు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీ ఇలాంటి రోగులకు ఓ వరం లాంటిదని ప్రశాంత్ హాస్పిటల్ చైర్మన్, ప్రఖ్యాత యూరాలజిస్ట్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ తెలిపారు. లబ్బీపేటలోని ప్రశాంత్ హాస్పిటల్లో ఈ చికిత్సను ఆవిష్కరించిన సందర్భంగా శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రశాంత్ కుమార్, ప్రశాంత్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ కె. ధీరజ్, రెజ్యూమ్ వాటర్ థెరపీ గురించి హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరో ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. ప్రీతమ్ మాట్లాడుతూ "రోగులకు అత్యంత అధునాతన చికిత్సలను అందించడంలో భాగంగా రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీని ఆవిష్కరించాం. బీపీహెచ్ విస్తృత చికిత్సల్లో రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీ అత్యాధునికమైనది. మన దేశంలో బీపీహెచ్ సమస్య క్రమంగా పెరుగుతోన్న నేపథ్యంలో, అత్యాధునిక పరిజ్ఞానం, చికిత్సలు అందుబాటులో ఉండడం చాలా అవసరం. బీపీహెచ్ తో పాటు ఇతర సమస్యలున్న రోగులకు రెజ్యూమ్ వాటర్ వేపర్ థెరపీ ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఆవిష్కరణ ద్వారా రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు అవకాశం లభిస్తుంది" అని చెప్పారు. ఈ సమావేశంలో ప్రశాంత్ హాస్పిటల్ యూరో గైనకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పి. హరిత, సీవోవో బి. రమేష్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో, మంత్రి జిల్లా కలెక్టర్తో కలిసి శనివారం స్థానిక లేడీ యాంప్లిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారి జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ఈ పథకాన్ని పెట్టారని వారికి ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ తొలుత రాష్ట్రంలో 2 రూ. కిలో బియ్యం మొదటిసారి రాష్ట్రంలో ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గురుకులాల విధానాన్ని, అలాగే పేదరికం, డ్రాపవుట్స్ కారణాలతో మొదటిసారిగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో 44,119 పాఠశాలల్లో 33.81 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఇప్పటికే అమలు చేస్తుండగా, నేటి నుండి 475 జూనియర్ కళాశాలలో 1.48 లక్షల మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కళాశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీరికి యూనిఫామ్ కూడా ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది, రాష్ట్ర ర్యాంకుల సాధనకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యం నిర్ణయించుకుని, లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని కష్టపడితే సాధించలేనిది ఏమి ఉండదని అన్నారు. ప్రపంచవ్యాప్తం అయిన "హ్యారీ పోట్టర్" నవల రచయిత్రి జెకె రోలింగ్ నా జీవితంలో ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో కష్టపడి రాసిన నవల ఏ విధంగా ప్రపంచవ్యాప్తం అయ్యిందో కలెక్టర్ సోదాహరణంగా విద్యార్థులకు వివరిస్తూ, ఈమె జీవితాన్ని స్ఫూర్తిగా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి సుందరలక్ష్మి తొలుత కళాశాల ప్రగతి నివేదిక వివరించారు. డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ విద్యార్థులచే మత్తు పానీయాలు, మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పలితాలు వివరిస్తూ, వాటి జోలికి వెళ్ళ వద్దని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, డీఈవో పి వి జె రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి.బి సాల్మన్ రాజు, ఎంఈఓ దుర్గాప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మెటిల్డారాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విద్యతోనే ఉజ్వల భవిత ఉంటుంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు అమలు చేస్తున్నాం... అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలి అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని వీ.వీ.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. మెనూలో చేర్చిన ఆహార పదార్థాలు పరిశీలించారు. రుచితో పాటు శుచిగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రార్థనా గీతాన్ని ఆలపించారుఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారుగత ప్రభుత్వ విధానాలతో నిర్వీర్యమైన ఇంటర్ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, పోషకాహారం పంపిణీ, అత్యుత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకే భోజన మెనూలో కూడా మార్పులు



చేసింది. జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంకల్ప్ పేరిట వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. దీనికోసం సాయంత్రం అదనంగా గంట సమయం కళాశాలలో స్టడీ అవర్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణతో విద్యార్థులు స్టడీ అవర్స్ ను సైతం చక్కగా సద్వినియోగం చేసుకోవాలి. అధ్యాపకులు అంకితభావంతో పనిచేయాలి. డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రేరణ కలిగించే గొప్పవాళ్ళ విజయాలను వివరించారు. అనంతరం పి.ఆర్.టి.యు క్యాలెండర్లు, సేన దినపత్రిక క్యాలెండర్లను శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాక్ డ్రిల్ తప్పనిసరి

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.



ముఖ్యంగా జిల్లాలో 47 రిజిస్టర్డ్ ఫ్యాక్టరీస్ ఉన్నాయని వీటిలో 44, 096 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు . వీరి భద్రతకు ఆయా ఫ్యాక్టరీల యాజమాన్యాలు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి కమిటీకి హాజరైన పరిశ్రమలు, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రత చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత డిస్ట్రిక్ట్ క్రైసిస్ కమిటీ సభ్యులపై ఉందన్నారు. జిల్లాలో ఇబ్రహీంపట్నం మండలం 'కొండపల్లి' జి. కొండూరు మండలం కట్టుబడిపాలెం పరిసరాలలో గెయిల్ ఇండియా, హెచ్ పిసియల్, బీపీసీఎల్ ,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎన్టిటిపిఎస్, లాంకో కొండపల్లి పవర్ ప్రాజెక్ట్ వంటి మేజర్ హజార్డ్స్ పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఆయా పరిశ్రమల్లో



తగిన రక్షణ, భద్రత కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కాకుండా ముందుగానే రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల కార్మికుల విలువైన ప్రాణాలను కాపాడగలిగిన వారవుతామన్నారు. కర్మాగారంలో ప్రమాదాలకు కారణమయ్యే చిన్న చిన్న లోపాలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చే కార్మికులకు అవార్డులను ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కర్మాగారాల్లోనే కాకుండా నగరంలో ప్రధాన వాణిజ్య కూడళ్ళు, అపార్ట్మెంట్స్, ప్రధానకాలువలు, రిజర్వాయర్ ఉండటం వల్ల ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రాణాలను రక్షించుకునే విధంగా ఫైర్, పోలీస్ శాఖలు మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఫ్యాక్టరీల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, క్రైసిస్ గ్రూప్ సభ్యులంతా ఎప్పటికప్పుడు కర్మాగారాల్లో భద్రతా చర్యలను పరిశీలించాలన్నారు. మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ముఖ్యంగా ఐటిఐ కళాశాల విద్యార్థులకు కర్మాగారాల్లో తీసుకోవలసిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ముందుగా మేజర్ హజార్డ్స్ పరిశ్రమల్లో తనిఖీలను చేయాలని, ప్రమాదాల నివారణకు ప్రోటోకాల్ ప్రకారం ఏఏ భద్రతా చర్యలు తీసుకున్నది పరిశ్రమల యాజమాన్యాలు నివేదించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి తో పాటు కార్మికుల రక్షణ కూడా ప్రధానమని, భద్రతలో పొరపాట్లకు తావు లేకుండా ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తీసుకురావాలన్నారు. సేఫ్టీ నిబంధనల ప్రకారం కచ్చితంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలను కలెక్టర్ ఆదేశించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక చిన్న మానవ తప్పిదం వల్ల, కార్మికుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం రాకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ క్రైసెస్ గ్రూప్ కమిటీ కన్వీనర్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వి. శివకుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి. రాజు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఏవి శంకర్రావు, హెచ్ పిసిఎల్, బిపిసిఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, తదితర పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఉన్నత సంస్కరణలు





## ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన మంత్రి

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 4, మేజర్ న్యూస్ :** శనివారం విజయవాడ, పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో మంగళగిరి నియోజకవర్గంలో రాష్ట్ర చరిత్రలోనే మూడో అత్యంత ఎక్కువ మెజార్టీతో గెలుపొందానని.. జీవితం అనేది ఓ పరీక్ష వంటివదని, ఆ పరీక్షని జయించే శక్తిని కూడా దేవుడు ఇస్తాడని పేర్కొన్నారు. జీవితాన్ని ఓ పరీక్షగా భావించి శ్రమించి ఉన్నత విజయాలు అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. తరతరాలుగా మనం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆ ఇబ్బందులను అధిగమించాలంటే మొదట పాఠశాల విద్యా విభాగంలో మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. ఇందుకు ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుందని.. ఇందులో భాగంగా తొలిగా రాజకీయాలను ప్రభుత్వ విద్యకు దూరంగా పెట్టాలని నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా ఆ కార్యక్రమానికి పిల్లలు వెళ్లేవారని.. ఇప్పుడు ఇలాంటి పరిస్థితికి ముగింపు పలికి ఎవరూ ఎక్కడకూ వెళ్లనవసరం లేకుండా చదువుపైనే పూర్తిస్థాయిలో దృష్టిసారించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో జాబ్ మేళాలు మినహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు. గతంలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులుపడ్డారని.. వారిపై యాప్‌ల భారాన్ని తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులం మార్పు కార్యక్రమాన్ని ప్రారంభించాం. చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ సమాజంలో మహిళలను గౌరవించే పరిస్థితి ఉన్నప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందన్నారు. ఈ అంశంపైనా దృష్టిసారించి కరిక్యులంలో వివిధ అంశాలను పొందుపరచనున్నట్లు తెలిపారు. ఇలా అనేక సంస్కరణలు దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు.

**ఇంటర్మీడియెట్ భావి జీవితానికి ప్రధాన వంతెన**

జీవితంలో ఇంటర్మీడియెట్ దశ చాలా ముఖ్యమైందని.. మన జూనియర్ కళాశాలల్లోని పిల్లల్లో విద్య పరంగా ఇబ్బందిపడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి సప్లిమెంటేషన్, మెటీరియల్, క్వశ్చన్ బ్యాంకు అందజేసి ఏ ఒక్క విద్యార్థీ ఫెయిల్ కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశామని.. వచ్చే ఏడాది నుంచి బలమైన గైడ్స్, టీచర్ ట్రైనింగ్ మెటీరియల్ తదితరాలను అందించనున్నట్లు మంత్రితెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రైవేటుకు దీటుగా విద్యా వ్యవస్థ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. బాగా చదవడంతోపాటు స్నేహ మాధుర్యాన్నీ అనుభవించాలన్నారు. విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత శాతం, అకడమిక్ పురోగతి ఇలా ప్రతి విషయంపైనా దృష్టిసారించి.. కళాశాలల ర్యాంకింగ్స్‌ను మెరుగుపరచడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో దార్శనికతతో స్వర్ణాంధ్ర ఏ 2047ను తీసుకొచ్చినట్టు తెలిపారు. అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చాం, తీసుకొస్తున్నామన్నారు. టీసీఎస్ విశాఖకు వస్తోందని, అనేక ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు రాయలసీమకుకొస్తున్నాయన్నారు. పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకొచ్చి, 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని.. కొత్త ఆలోచనలతో పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. కేవలం జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా ఎదగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీతో అనేక రంగాల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాయన్నారు.

**డ్రగ్స్‌పై ప్రభుత్వం యుద్ధం చేస్తోంది**

గత ప్రభుత్వం డ్రగ్స్ గురించి పెద్దగా పట్టించుకోలేదని మంత్రితెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రత్యేక ఈగల్ టాస్క్‌ఫోర్స్ పెట్టామని వివరించారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం యుద్ధం చేస్తోందని.. ఇందులో ప్రజాప్రతినిధులతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి వల్ల కుటుంబాలే నాశనమవుతాయన్నారు. త్వరలోనే ఇంటర్మీడియెట్ పరీక్షలు వస్తున్నాయని.. వీటిపై దృష్టిపెట్టి బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఐఐటీ మద్రాస్‌తో పైలట్ ప్రాజెక్టును చేపట్టామని.. నిపుణులతో సాయంత్రం సమయంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ సబ్జెక్టు నిపుణులతో విద్యార్థులకు నైపుణ్యాలు అందించడంపై దృష్టిసారిస్తున్నామని.. తదుపరి బ్యాచ్‌కు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలిపారు. మోడల్ టెస్ట్‌లు కూడా నిర్వహిస్తున్నామని.. అందరూ సమష్టిగా కృషిచేసి ఇంటర్మీడియెట్ కళాశాలల అభివృద్ధికి కృషిచేద్దామన్నారు. పాయకాపురం జూనియర్ కళాశాల మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. మీరు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించండి.. కళాశాల మౌలిక వసతుల అభివృద్ధి బాధ్యత తాము తీసుకుంటామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి విద్యార్థులతో ముచ్చటించారు. ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి విద్యార్థులతో భోజనం చేశారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ డా. కృతికా శుక్లా, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ, సీపీ ఎస్వీ రాజశేఖర బాబు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత ఎన్టీఆర్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన - 2025



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారి సందేశాన్ని ఇచ్చారు. తమ సందేశంలో ప్రస్తుత ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్ద పీట వేసిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక సౌకర్యాలను కల్పించి, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోని ఆధునిక సాంకేతిక సౌకర్యాలను, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలను సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తమ సెంట్రల్ నియోజకవర్గం లోని నగర పాలక సంస్థ పాఠశాలల్లో ప్రయోగశాల లకు అవసరమైన సైన్సు పరికరాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా సైన్సు అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ మాట్లాడుతూ మన జిల్లాకు 2014 నుండి 2017 వరకు వరుసగా దక్షిణ భారత స్థాయిలో బుక్ ప్రైజ్ అవార్డులు లభించాయని వివరించారు. ప్రస్తుత జిల్లా స్థాయి ప్రదర్శనలో సింగిల్ విభాగంలో 37, గ్రూపు విభాగంలో 40,, టీచర్ విభాగంలో 20 ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొన్నాయని తెలిపారు. వీటిలో నుండి ప్రతి విభాగంలో రెండు చొప్పున మొత్తం 6 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడతాయని తెలియజేసారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన మన జిల్లా ప్రాజెక్టులు జాతీయ స్థాయికి కూడా ఎంపికై బహుమతులు సాధించి మన ఎన్టీఆర్ జిల్లాకు మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు సాంబశివరావు, వెంకటరత్నం, ఎంకే బేగ్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరసా వెంకటేశ్వరరావు పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు. సాయంత్రం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన 6 ప్రదర్శనలకు సంబంధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, గైడ్ టీచర్స్‌కు సర్టిఫికేట్స్ అందించి అభినందనలు తెలియచేశారు. ప్రదర్శన విజయవంతం కావడానికి కృషిచేసిన వివిధ కమిటీ బాధ్యులు, సభ్యులను అభినందించారు.

షెడ్యూల్ కులాల డ్రాఫ్ట్ లిస్టులో..

## అభ్యంతరాలు ఉంటే తెలియపరచండి

### కమిషనర్ ధ్యాన చంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల సర్వేపై సామాజిక తనిఖీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నది. ఇందులో భాగంగా డ్రాఫ్ట్ లిస్టును డిసెంబర్ 26, 2024వ తేదీన విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలలో ప్రచురించారు. ఇందుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో జనవరి 7, 2025 తారీకు లోపు మీ సంబంధిత సచివాలయాలలో రాతపూర్వకంగా అభ్యంతరములు తెలియజేయవలెను. అభ్యంతరాలు అన్ని ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత విచారణ చేయించి తుది జాబితాను జనవరి 17, 2025న ప్రచురించడం జరుగుతుందని తెలియజేయడమైనదిని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు.

## అర్హులైన మైనారిటీ యువతకు ఉపాధి అవకాశం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్వర్యంలో 2025-2026 ఆర్థిక సంవత్సరంలో సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ కార్యక్రమంలో భాగంగా (సీడ్ యాప్) ముస్లిం, క్రిస్టియన్, బుద్ధిష్ట్, పార్సి, జైన్) వర్గాల కు చెందిన నిరుద్యోగులైన యువ తకు ఆసక్తి గల రంగంలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎస్.కె. ఫర్జానా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో వసతి, భోజనం, యూనిఫాం, స్టడీ మెటీరియల్‌తో పాటు శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ మూడు నెలల పాటు వుంటుందన్నారు. అర్హులైన మైనారిటీ యువత బయో డేటా, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్, అర్హత కలిగిన సర్టిఫికెట్స్, చిరునామా, ఫోన్ నెంబర్‌తో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆపోజిట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎన్టీఆర్ సర్కిల్ బ్రాంచ్, పడమట విజయవాడ వారికి అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 8008879 191, 0866- 2571125, 0866-2491148 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చునని కార్యనిర్వాహక సంచాలకులు ఎస్.కె. ఫర్జానా బేగం ఆ ప్రకటనలో తెలిపారు.

## బ్రెయిలీ లిపితో అందత్వాన్ని జయించవచ్చు




**కృత్తివెన్ను జనవరి 4 మేజర్ న్యూస్ :** ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నీలిపూడి ఎంపీపీ ఎస్ భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పివి భారతి మాట్లాడుతూ అంధత్వాన్ని బ్రెయిలీ లిపితో జయించవచ్చని తెలిపారు. బ్రెయిలీ లిపి ప్రాముఖ్యతను వివరించారు. అంధత్వం, దాని పర్యవసనాలు గురించి ఉపాధ్యాయుడు బి.వి. శంకర్ రావు వివరించారు. ఐ ఆర్ పి వరుణ్ బాబు వాయిస్ బ్రెయిలీ జీవిత చరిత్ర గురించి, లూయిస్ బ్రెయిలీలో రాసే ప్రక్రియను ప్రదర్శించారు. సి అర్ పి తంబీ బాబు బ్రెయిలీ రచనలు, జీవనశైలి నుండి ప్రేరణను గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వుల నిర్ణయం హర్షణీయం



### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో ఇవ్వాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హర్షం ప్రకటించారు. శనివారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగులో పాలనకు ఇది తొలి అడుగుగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాధాన్యత ఇస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తెలుగును నామరూపాలు లేకుండా చేయాలని ప్రయత్నించిందని, తెలుగు అక్షరాలు రాని జాతిగా మలచాలని ప్రయత్నించిందన్నారు. తెలుగు అకాడమీ, సాహిత్య అకాడమీ లాంటి సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. తెలుగు విశ్వ విద్యాలయ ఏర్పాటుకు వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం ఆసక్తి చూపలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు సంస్థలకు పునరుజ్జీవం కల్పించాలని బుద్ధప్రసాద్ కోరారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా కృషి

## రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము







**నందివాడ, మేజర్ న్యూస్:** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. మంచి సంకల్పంతో మంత్రి లోకేష్ తీసుకొస్తున్న మార్పులు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల పరిధిలోని రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం మధ్యాహ్నం ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన ఎమ్మెల్యే రాము... పలువురు విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... విద్యార్థులకు ఎంతో కీలకమైన ఇంటర్మీడియట్ దశలో.. మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా కూటమి ప్రభుత్వం...ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా తమ ఆలోచనలు మార్పు తెచ్చుకొని బాలికలను సైతం చదివిస్తే వారు గొప్ప స్థాయికి చేరుకుంటారన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు చదువులో బాలికలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కీలకమైన ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా.. బాగా చదువుకుని గొప్ప స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. మంచి సంకల్పంతో మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హార్షం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీలను అధ్యాపకులు, గ్రామ పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసరావు, గ్రామ పెద్దలు పాలడుగు నానరావు, ఎంఈవో డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ కానూరు వెంకటేశ్వరరావు,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు, హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ లలిత కుమారి, కళాశాల లెక్చరర్స్ కావూరి యోదా నిర్మల కుమార్, బుజ్జిబాబు,సింధూర, భాగ్యలత,శాంత కుమారి, నరసింహారావు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యా విధానంలో వినూత్న మార్పులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా అభివృద్ధి ధ్యేయంగా నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా విద్యా శాఖను చేపట్టి సమూల మార్పులకు కృషి చేస్తున్నారని తెలిపారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక మంచి వాతావరణంలో విద్య కొనసాగించేందుకు అనువుగా కృషి చేస్తున్నారన్నారు. ఇంటర్ విద్యార్థుల విలువైన సమయం వృధా కాకూడదు అనే లక్ష్యంతో నాడు టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాన్ని జగన్ అనాలోచితంగా తొలగించారని తెలిపారు. ఎదిగే వయసులో ఉండే పిల్లలకు పోషక ఆహారం అందించేందుకు కూటమి ప్రభుత్వంలో మళ్ళీ ఈ పథకాన్ని పునరుద్ధరించామని బుద్ధప్రసాద్ తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్ధాల మెనూ అమలుతో విద్యార్థినీ విద్యార్థులకు పోషక ఆహారం అందిస్తామన్నారు. విద్యార్థులు ఉదయం సకాలంలో కళాశాలకు వచ్చేందుకు కూడా ఈ పథకం దోహద పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని బుద్ధప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం చేసి ఆహారం నాణ్యత పరిశీలించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ పథకం తమకు ఉపయోగపడుతుందని, దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి ప్రయోజనకరం అన్నారు. భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ప్రిన్సిపాల్ ఎన్.నరసింహారావు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గుడిసేవ విష్ణుప్రసాద్, మత్తి శ్రీనివాసరావు, నక్కా విజయబాబు, ఎంఈఓలు ఎన్.శివశంకర్, అన్నపరెడ్డి పిచ్చియ్య, ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం జీ.ఎన్.బీ.గోపాల్, ప్లేట్లు, గ్లాసుల దాత బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, వార్డు సభ్యురాలు పుష్పావతి, పూషడపు సుబ్బారావు పాల్గొన్నారు.



# ఎన్నికల వాగ్దానాలు మరిచిన కూటమి ప్రభుత్వం

### ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసి




**కంచికచర్ల జనవరి 4 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో చేసిన వాగ్దానాలు అమలుపరచటంలో పూర్తిగా విఫలం అయిందని కంచికచర్ల మండల పరిషత్ అధ్యక్షులు షేక్ మలక్ బషీర్, ఉపాధ్యక్షులు బండి మల్లికార్జునరావు, జిల్లా పరిషత్ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి విమర్శించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వీరు మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు,విద్యార్థులకు సంక్షేమ ఫలాలు అందిస్తామని నమ్మబలికి గద్దెనెక్కారని ఎద్దేవా చేశారు.వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ అమలుపరచకుండా, తమకు తెలియకుండానే తెలుగు దేశం నాయకులు అధికారిక కార్యక్రమాలను చేపడుతున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలు అమల్లో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం, ట్రూ అప్ చార్జీలతో విద్యుత్ బిల్లులను సామాన్య ప్రజలు చెల్లించలేని విధంగా పెంచిందని, తక్షణమే పెంచిన చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు పెసలు, మినుములు, కందులు మార్కెట్ కమిటీలలో కొనుగోలు చేయటం లేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా చేయటం లేదని, రైతులకు తేమశాతం, నలకలు పేరుతో కొనుగోలు ధరలు తగ్గిస్తున్నారని, దీనివలన దళారులకు రైతులు ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పార్టీలకతీతంగా మండల సభ్యులు అందరూ అన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలుపరచాలన్నారు. సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలందరికీ అందజేయాలని, అధికార పార్టీ నేతలే తమకు చెందిన వ్యక్తులకు సంక్షేమ పథకాల అందిస్తున్నారని దీనివలన అర్హులైన ప్రజలు నష్టపోతున్నారు అన్నారు. కనుక ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ సమావేశం విజ్ఞప్తి చేసింది.

### షాపింగ్ కాంప్లెక్స్ కు బహిరంగ వేలం నిర్వహించాలి

### ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ డిమాండ్

మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల విషయంలో జరుగుతున్న అవినీతి అవకతవకలపై, మండల ఆదాయానికి జరుగుతున్న నష్టంపై సమావేశం చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని బిఎస్పీ ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్ సమావేశాన్ని కోరారు. మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈషాపులకు కేవలం 1700 నుంచి 2000 రూపాయలు నామమాత్రపు అద్దెలు చెల్లిస్తున్నారని, మండల పరిషత్ కు షాపుల ద్వారా సరైన ఆదాయం రావాలంటే తిరిగి ఓపెన్ ఆక్షన్ కు వెళ్లాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు షాపుల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. షాపులు వారసత్వ ఆస్తిగా కొనసాగుతున్నాయని, తక్షణం ఓపెన్ ఆక్షన్ నిర్వహించి వచ్చే ఆదాయాన్ని గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండి మల్లికార్జున రావు వివరణ ఇస్తూ అద్దెల విషయంలో పాలకవర్గం ఎటువంటి అవినీతికి తావు లేదన్నారు. గత పాలకుల పాపం వెంటాడుతోందని, మండల పరిషత్ ఆదాయం పెంచేందుకు కమిటీ వేసి, తగు నిర్ణయం తీసుకొని ముగింపు పలుకుతామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి ఎం లక్ష్మి కుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగలేటి మాధవి, సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోలాహలంగా క్రికెట్ టోర్నమెంట్లు





**నందిగామ, జనవరి 4, మేజర్ న్యూస్:** పట్టణం లోని అనాసాగరం బైపాస్ వద్ద కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వంగవీటి మోహన రంగా మెమోరియల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. తెలుగు పండుగలలో పెద్ద పండుగ అయిన సంక్రాంతి వాతావరణం నందిగామ నియోజకవర్గంలో ఇప్పుడే మొదలైపోయింది.ఎక్కడికక్కడ యువత క్రికెట్ టోర్నమెంట్లతో మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పొందుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి క్రికెట్ టోర్నమెంటును ఆడటానికి విచ్చేసిన జట్లను, యువకుల ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషదాయకంగా ఉంది. గెలుపు ఓటములు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలుగుతూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటల పోటీలను దిగ్విజయవంతంగా పూర్తి చేసుకోవాలని తంగిరాల సౌమ్య క్రీడాకారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### పర్యవేక్షించిన సర్పంచ్ మండల అరుణ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామంలో పినపాక రోడ్లో పారిశుద్ధ్య పనులు పేరుకుపోవడంతో మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం స్థానిక టిడిపి నాయకులు బేతపూడి నరసయ్య పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ మండల అరుణ కార్యదర్శి బసవ లింగేశ్వర రావు వేను వెంటనే స్పందించి జెసిబిని పిలిపించి సైడ్ డ్రైన్లు పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ శనివారం పనులను ప్రారంభించారు. అనంతరం అడ్డుగా ఉన్న గోడలు రేకులు సైతం పంచాయతీ సిబ్బందితో తొలగించి డ్రైనేజీకి ఎటువంటి ఆటంకాలు కలగకుండా పనులు పూర్తి చేశారు అవసరమైన చోట తూములను ఏర్పాటు చేస్తూ పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులను పూర్తి చేశారు స్థానిక ప్రజలు పారిశుద్ధ్య పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. 4వ వార్డు నెంబర్ బేతపూడి కృష్ణవేణి స్థానిక నివాసితులు ఈ ఏరియాలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వారు వాపోయారు తాగునీటి సమస్య లేకుండా చూడాలని సర్పంచ్, కార్యదర్శులను కోరారు స్పందించిన సర్పంచ్ అరుణ, కార్యదర్శి బసవలింగేశ్వరరావు వార్డ్ మెంబర్ లు కలిసి త్రాగునీటి సమస్యను ఒకటి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

## నారుమళ్ళపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** నారుమళ్ళకు చీడపీడలు ఆశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్ పేర్కొన్నారు. ఏ కొండూరులో శనివారం నారుమళ్ళపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నారు తీసే వారం రోజుల ముందు ఎకరానికి సరిపడా మడికి ఎనిమిది వందల గ్రాముల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు వేసి నీరు పెట్టి ఇంకించాలన్నారు. దీనివల్ల పైరుకు పురుగులు ఆశించవని తెలిపారు. 22 నుంచి 28 రోజుల వయసుగల నారును నాటు వేసుకోవాలని సూచించారు. నారును పొలంలో నాటే ముందు కొనలు తుంచి నాటడం వల్ల కాండమ్ తొలుచు పురుగు పెట్టిన గుడ్లు నాశనం అవుతాయన్నారు. నాట్లు మూడు సెంటీమీటర్ల లోతులోనే నాటాలన్నారు. ప్రతి రెండు మీటర్ల దూరానికి 20 సెంటీమీటర్ల కాలిబాటలు వదలాలని దీనివల్ల పొలంలో గాలి వెలుతురు అంది చీడల సమస్య తగ్గుతుందని సూచించారు.

## రూ.8 లక్షల 40 వేల విలువ చేసే ఎల్ఓసి లు పంపిణి.



**గన్నవరం, జనవరి 4, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ఎల్ ఓ సి లు అందచేశారు. పలు గ్రామాలకు చెందిన మద్రిబంధం జంపాన హరికృష్ణ కు 2 లక్షల రూపాయలు, ఆత్కూరు కు చెందిన వీరమాచినేని శ్రీహరి కి 90 వేల రూపాయలు, బాపులపాడు మండలం మల్లవల్లి కి చెందిన వేముల గంగయ్య కు 3 లక్షల 50 వేల రూపాయలు, సూరంపల్లె కు చెందిన కలపాల వేణుబాబుకు రెండు లక్షల రూపాయలు మొత్తం కలిపి 8 లక్షల 40 వేల రూపాయల విలువ కల ఎల్ఓసి లను శనివారం విజయవాడలోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు ఎల్ఓసి లు ఇస్తూ అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నిలుస్తున్నారని అన్నారు.

## 700 సర్వీస్ ప్రొవైడర్లకు 15 నుండి ఉచిత నైపుణ్య శిక్షణ



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రకరకాల సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించి వారికి నైపుణ్య సాంకేతిక శిక్షణ గవర్నర్పేటలోని ఐ వి పాలస్‌లో ఉదయమ్ 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించారని విజయవాడ నగర పాలక సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి విభాగం అధికారి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషన్లు, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ వంటి మరమ్మతులు చేసేవారు పెయింటర్, బ్యూటీషియన్( స్త్రీలైనా, పురుషులైనా) తదితర తగిన నైపుణ్య సాంకేతిక శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వటంతో పాటు జీవనోపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం, శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 700 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నరాని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి విభాగం లో దరఖాస్తు చేసుకోగలరు కోరారు. వీరందరికీ జనవరి 15 నుండి 31 వరకు ఉచితంగా ప్రభుత్వం వారిచే నైపుణ్య శిక్షణ ఇవ్వటమే కాకుండా ఉపాధి కల్పించనున్నారు అని తెలిపారు. మరిన్ని వివరాలకు జిఎస్ సుజాత 8790233881 పి మంజుల దేవి 7780683789 సంప్రదించాలని అధికారులు సూచించారు.



## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ఖమ్మంపాడు ప్రాథమిక పాఠశాల భవిత సెంటర్లో శనివారం అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలు ప్రత్యేక అవసరాల పిల్లల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 కేశవరావు మాట్లాడుతూ అందులో విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, సంగీత కళాకారులుగా, చిత్ర కళాకారులుగా అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారంటే అందుకు కారకులు అని ఆయన సేవలు కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్ నాయక్,ఐఆర్పీలు శ్రీనివాస్, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు ఉమాదేవి,జస్సీ రాణి, సిఆర్పీలు పాపారావు, నాగపండు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషా మాట్లాడుతూ, అంధులు సైతం సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అనే ఆశయంతో వారి భవిష్యత్తు కొరకు ప్రత్యేక లిపిని రూపొందించిన లూయి బ్రెయిలీ జయంతి ప్రతి సంవత్సరం జనవరి 4వ తేదీన జరుపుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఎంతోమంది అంధులను విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, సంగీత కళాకారులుగా, అనేక రంగాల్లో అగ్రభాగాన నిలిపిన లూయి బ్రెయిలీ ఎప్పటికీ ఆదర్శనీయుడని అన్నారు.ఏపీ మిషన్ బ్లైండ్ కార్యాలయాన్ని కేతనకొండలో ప్రారంభించారు. ఈ కార్యాలయము నుండి అంధులైన వారికి చేతనైన సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మిషన్ బ్లైండ్ డైరెక్టర్ రాజు,ప్రేమ్ కుమార్, రాజేంద్రప్రసాద్, అబ్రహం, అనూష, నజ్మా తదితరులు పాల్గొన్నారు.

## కడియాల శ్రీనివాసరావుకి ఘననివాళులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన కడియాల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం కుంటముక్కల గ్రామంలో వారి నివాసానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుమామిళ్ల అరవింద్ జ్ఞాపకార్థం అన్న వితరణ




**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** చిరుమామిళ్ల అరవింద్ 11 వ వర్ధంతి సందర్భంగా మాగల్లు లోని కేకే వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు(బుజ్జి), చిరుమామిళ్ల క్రాంతి కుమార్, వృద్ధాశ్రమం నిర్వాహకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలి

### ఆసుపత్రి యాజమాన్యాలు విజ్ఞప్తి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నగరంలోని గుణదల హయత్ హోటల్ లో ఏపి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ఆశా ప్రతినిధులు సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి ఆసుపత్రి యాజమాన్యాలు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆశా అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నిన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మా బకాయిలు చెల్లిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చే నాటికి 2250 కోట్లు రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయిని ప్రభుత్వం లో పెద్దలు, అధికారులు ను కలిసి క్లియర్ చేయమని విన్నవించామని 6 నెలలు గడిచిన కనీసం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. తాజా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవ పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ప్రకటించడం మా అందరిలో ఊపిరి అందించనట్లు ఉందన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి క్యాష్ లెస్ సేవలు ఇవ్వలేమని నోటీసులు ఇచ్చామన్నారు. ప్రభుత్వం సోమవారం రావాలని ఆహ్వానించడంతో యన్టీఆర్ వైద్య సేవలు అవుట్ పెషెంట్స్ సేవలు కొనసాగిస్తామన్నారు. ఈహెచ్‌ఎస్ సేవలు మాత్రం పూర్తి గా ఆపేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. డబ్బులు ఇస్తేనే మేము మా సర్వీసు లు కొనసాగించగలమని తేల్చిచెప్పారు. మాకు ఆర్థికపరమైన ఇబ్బందులు పెరిగాయిని కనీసం బ్యాంకు ల నుంచి అప్పులు పుట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పాత బకాయిలు యాభై శాతం చెల్లించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆశా ప్రతినిధులు తెలిపారు.

## 6న మొగులూరుకి మంత్రులు లోకేష్, అనిత రాక

### మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు



**కంచికచర్ల జనవరి 4 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, హోం శాఖ మంత్రి వంగళపూడి అనితలు మొగులూరు గ్రామంలో నూతన హై స్కూల్ ప్రారంభోత్సవానికి 6వ తేదీ సోమవారం రానున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు శనివారం తెలిపారు. మండలంలోని మొగులూరు గ్రామంలో నిర్మించిన హై స్కూల్ ప్రారంభోత్సవానికి నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ప్రారంభించెదరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోగంటి పిలుపునిచ్చారు.

## అక్రమంగా తవ్వుతున్న ఇసుక తవ్వకాలు ఆపాలి



**ఘంటసాల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సూరపులేనివారిపాలెం లంక భూముల సర్వే నెంబర్ 176 ఏ లో అక్రమంగా తవ్వుతున్న ఇసుక ను ఆపాలని సూరపనేని వారి పాలెం ఆదిఆంధ్ర ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ వారు అధికారులను శనివారం వేడుకొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ పెద్దలు మాట్లాడుతూ ఫ్రీ ఇసుక మూడో నెంబర్లో తోలాల్సి ఉండగా, అక్కడ ఇసుక లేకపోవడంతో మా లంక ప్రక్కన సర్వేనెంబర్ 176 ఏ లో రాత్రి సమయంలో బాగా తరలిస్తున్నారని అధికారులు, పోలీసులు చొరవ తీసుకొని అక్రమంగా తరలిస్తున్న ఇసుక నాపాలని ఆదిఆంధ్ర ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ పెద్దలు వేడుకుంటున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ను అడ్డుకోగా అవతల సొసైటీ వారు కొడాలి అంకమ్మరావు పై దాడి దాడి చేసి పిడి గుద్దులు గుద్ది క్రింద పడేశారు. అతన్ని హాస్పటల్ తీసుకెళ్లడం జరిగింది. అధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేయాలని సొసైటీ పెద్దలు కోరారు. సొసైటీ పెద్దలు కొడాలి రాఘవరావు, తోడేటి సుధీర్, పోలిమెట్ల సురేష్, కొడాలి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన యువ కెరటాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర గనులు భూగర్భ మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న యువ కెరటాలు కార్యక్రమం ఘనంగా ముగిసింది.మొదటిరోజు పాఠశాల స్థాయి విద్యార్థులు, రెండవ రోజు కళాశాల స్థాయి విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు.రాష్ట్ర గనులు భూగర్భ మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతిభకు దర్పణం యువ కెరటాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన యువ కెరటాలు 2025 కార్యక్రమం యువత ప్రతిభకు దర్పణం పట్టిందని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, కళా నైపుణ్యాలను, వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందని రవీంద్ర అన్నారు.యువ కెరటాలకు హాజరైన ప్రతి విద్యార్థి ని, అతిథులను, హాజరైన ఆహుతులను,కొల్లు రవీంద్ర ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని తమలోని నైపుణ్యాలను వెలికి తీయాలని, బిడి యము,భయము, జంకు లేకుండా ప్రతి పనిలోనూ చొరవ చూపాలని, నిస్తే జాన్ని వీడి ఉల్లాసంగా, ఉత్సాహంగా చదువులోనూ క్రీడల్లోనూ రాణించాలని హితవు పలికారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సెల్ఫోన్ సంస్కృతిని విడనాడి, పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. బంగారు బందరు అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు మంచి స్పందన లభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ రెండు రోజులు వేలాదిగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకంగా ఉందని తెలిపారు. విద్యార్థులలోని భావాలను వ్యక్తీకరించడానికి ఇది వేదికగా ఉపయోగపడిందని తెలిపారు. ఈ ఈవెంట్ ను కొల్లు ఫౌండేషన్ చైర్మన్ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి నీలిమ ప్రారంభించారు.గజల్ శ్రీనివాస్ పాడిన గజల్స్ ప్రేక్షకులను యువతను ఉర్రూతలూగించాయి. దేశభక్తి పూరితమైన ప్రదర్శనలతో పాటు జానపద నృత్య ప్రదర్శనలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఎన్నారైలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కూచిపూడి నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేశాయి. ముఖ్య అతిథులను కళాకారులను మంత్రి రవీంద్ర ఆయన సతీమణి నీలిమ కుమారుడు పునీత్, ప్రజా ప్రతినిధులు నగర ప్రముఖులు సత్కరించారు. స్టార్ స్కూల్ విద్యార్థులు కాలభైరవుని నృత్య ప్రదర్శన, విద్యార్థుల యోగాసనాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల అధినేత జనసేన నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకృష్ణ, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ప్రైవేట్ పాఠశాల సంఘ రాష్ట్ర నాయకులు కొమరగిరి చంద్రశేఖర్, మెప్మా పిడి సాయిబాబు, కృష్ణాజిల్లా డీఈవో పీవీజే రామారావు, ఎంఈఓ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. వివిధ రకాల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు, ప్రోత్సాహక బహుమతులు అందించారు. రెండు రోజులు విద్యార్థులకు హాజరైన అతిథులకు ఆహుతులకు, రుచికరమైన భోజన ఏర్పాట్లు చేశారు. అంగరంగ వైభవంగా గత రెండు రోజులుగా నిర్వహించిన యువ కెరటాలు కార్యక్రమాలు ముగిశాయి.

## భూ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు



**పామర్రు జనవరి 4 మేజర్ న్యూస్ :** రైతులకు సంబంధించి భూ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తోందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం ఆయన పెదపారుపూడి మండలం జమీదింటకుర్రు గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం భూములకు సంబంధించి ఎన్నో అవకతవకులకు పాల్పడిందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఆ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో రైతు పక్షపాతంగా ఉన్న తమ ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా రైతులకు మేలు చేకూర్చేందుకు ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఈ సదస్సులను వినియోగించుకొని తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందించి పరిష్కారం పొందాలన్నారు. కొంతమంది అధికారులు గత ప్రభుత్వంలో నాయకులు చెప్పిన విధంగా రైతులకు సంబంధించిన పొలాలను వివిధ రకాలుగా మార్పులు చేసి నేటికీ వాటిని మార్చకుండా అలాగే ఉంచడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటన్నిటిని అధికారుల సత్వరమే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ శివరాం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తహసిల్దార్ రంగారావు, ఎండిఓ సీతామహాలక్ష్మి, ఇవో ఆర్ డి వంశీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) లతోపాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మేడూరులో రెవెన్యూ సదస్సు నిర్వహణ

**పామర్రు జనవరి 4 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మేడూరు గ్రామంలో శనివారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జి. స్వర్ణలత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తహసిల్దార్ కె. నవీన్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కె.ఏసుపాదం, గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, వివిధ శాఖ అధికా రులు పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన అర్జీలపై నిర్ణీత గడువులోగా తగు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమకు అర్జీల రూపంలో అందించి సమస్యలను పరిష్క రించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించి 8 దరఖాస్తులు అందాయి.

# ఆకలితో ఏ విద్యార్థి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతోనే మధ్యాహ్న భోజనపథకం

### పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా


**పామర్రు జనవరి 4 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం ఆయన పామర్రు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల ఫీజులతో పాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోందని విద్యార్థులు ఈ విషయాలను గమనించి చదువుపై దృష్టి సారించి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ కొద్దిసేపు ముచ్చటించారు. వారి వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ జీవితంలో ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని, వీటిని సద్వినియోగపరచుకోవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేయడం ద్వారా వేలాది మంది విద్యార్థులు ఆకలితో ఇబ్బందులకు గురయ్యారని, అటువంటి పరిస్థితిని గమనించి తిరిగి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని



పునరుద్ధరించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించడం ద్వారా విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపేందుకు తగిన అవకాశాన్ని ఏర్పాటు చేశారని పేర్కొంటూ ఈ సందర్భంగా వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో మచిలీపట్నం విద్యార్థులు

## సన్మానించిన లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ లోను, కర్రసాము లోను గోల్డ్ మెడల్స్ పొందిన సందర్భంగా శనివారం మచిలీపట్నంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి క్యాష్ అవార్డులను అందజేశారు. మచిలీపట్నం బాలసాయి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కొల్ల హర్షిత్ సాయి ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ 11వ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన జూనియర్స్ విభాగంలో గోల్డ్ మెడలు సాధించి వచ్చే వారం చతిస్గడ్ జరుగుతున్న జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా సన్మానించారు. మచిలీపట్నం లేడీ యామ్తుల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విశ్వనాథపల్లి శ్రావణి నెల్లూరులో జరిగిన కర్రసాము రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడలు జాతీయ స్థాయిలో వివిధ విభాగాలలో రెండు గోల్డ్ మెడలు ఒక వెండి పతకం సాధించిన సందర్భంగా విశ్వనాథపల్లి శ్రావణిని లంకెశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఘనంగా సన్మానించి క్యాష్ అవార్డులు అందజేసింది. ఈ సందర్భంగా లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో అవార్డులు పొందటం మచిలీపట్నానికి ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణమని అన్నారు. క్రికెట్ కెప్టెన్ సి కె నాయుడు పుట్టిన మచిలీపట్నంలో మరో రెండు ఆణిముత్యాలు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని, నేటి తరానికి ఇద్దరు విద్యార్థులు స్ఫూర్తిదాయకమని బాలాజీ అన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు రిటైర్డ్ ఎడిషనల్ ఎస్పీ శాయన సుశీలరావు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థుల్ని గుర్తించి ప్రోత్సహించడంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని అమెరికాలో ఉన్న తన కుమార్తె సంధ్యా సహకారంతో ప్రతినెల ఇద్దరు విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున తన తల్లిదండ్రుల పేరున అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ప్రతి విద్యార్థి తన జీవితములో ఉన్న స్థాయికి ఎదిగే విధంగా దిశా నిర్దేశం చేసుకుని ఎదగాలని అన్నారు. నోబెల్ హై స్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సువర్ణ రాజు మాట్లాడుతూ విద్యుత్తును కనిపెట్టిన మైకేల్ పేరడే అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు తన తల్లి తన తల్లిదండ్రులకు 14వ సంతానమైన మైఖేల్ ఫారడే తన స్వశక్తితో ఎదిగి ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడని విద్యార్థులకు ఆయన మార్గదర్శకుడు అని అన్నారు. లేడీయాఫుతుల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి మెటిల్లారాణీ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న శ్రావణి ద్వారా జాతీయ స్థాయిలో తమ స్కూలు గుర్తింపు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిఫల విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తున్న లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జొన్నలగడ్డ వెంకట నాగరాజు,స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా హర్షిత సాయి విశ్వనాధపల్లి శ్రావణి లను,లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున శాలువాలతో సన్మానించి 2,000 రూపాయలు చొప్పున క్యాష్ అవార్డులను అందజేశారు. విశ్రాంత అడిషనల్ ఎస్పీ సుశీలరావు కూడా విద్యార్థులకు 2,000 చొప్పున క్యాష్ అవార్డులను అందజేశారు.



## గోపువానిపాలెంలో ఎమ్మెల్యే పరామర్శలు

**పామర్రు జనవరి 4 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలో వేరు వేరు బాధితుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే కుమార్ రాజా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపువానిపాలెం గ్రామానికి చెందిన యార్లగడ్డ వసంతరావు ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే అదే గ్రామంలో ఇటీవల పుట్టగుంట శివరామకృష్ణయ్య మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాడేపల్లి వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల ఏర్పాటు కు పరిమితి విధించాలి



**నందిగామ, జనవరి 4, మేజర్ న్యూస్:**పట్టణం లో రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు ఫ్లెక్సీ లను ఏర్పాటు కు అనుమతి కి ఒకే విధానం ఉండాలి అని వైయస్సార్సీపి కౌన్సిలర్లు,నాయకులు అన్నారు. శుక్రవారం నాడు పట్టణ మున్సిపల్ కమీషనర్ కి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందిగామ పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన అనుమతి లేదని తొలగించారు. కొందరు అధికార పార్టీ వారు ఏర్పాటు చేసినవి ఫ్లెక్సీ లు మాత్రమే ఉంచి మిగిలిన పార్టీల వారివి తొలగించడం అక్షేపించారు.ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడానికి పరిమితి విజయించాలని, ఫ్లెక్సీ లు ఏర్పాటు అనుమతికి అన్ని పార్టీలకు సంఘాలకు ఒకే విధానం ఉండాలని కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ లు, ఓర్సు లక్ష్మి,ఓర్సు జ్వాలా, పాకాలపాటి కిరణ్,మన్నెం దాసు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు(బుజ్జి) యాకుబ్ అలీ, మంద మరియమ్మ, షేక్ జాఫర్, బందారు వెంకట్రావు, శేషు,బెజవాడ రాజశేఖర్ పాల్గొన్నారు.

## కపిలేశ్వరపురంలో ఘనంగా బ్రయిలీ దినోత్సవం



**పామర్రు జనవరి 4 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలోని భవిత కేంద్రంలో బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వర్ధనమ్మ, పాఠశాల ఉపాధ్యాయురాలు కె. మాధవి, ప్రత్యేక ఉపాధ్యాయులు కె.రజనీకుమార్, కె. అంజనీ దేవి, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వర్ధనమ్మ మాట్లాడుతూ కళ్ళు లేకపోయినా లూయిస్ బ్రెయిలీ కనుగొన్న విద్యా విధానంతో నేడు ఎంతోమంది చదువుకొని ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, మరికొందరు వ్యాపార, వాణిజ రంగాల్లో కూడా ఉన్నత స్థితికి ఎదిగారని పేర్కొన్నారు. అంధులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే బ్రెయిలీ లిపిని రూపొందించిన ఆయనను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కూడా ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగపరచుకోవాలని ఆమె సూచించారు.

## మంత్రుల పర్యటనకై అధికారులతో ప్రభుత్వ విప్ పరిశీలన



**కంచికచర్ల జనవరి 4 మేజర్ న్యూస్ :** మండలంలోని మొగులూరు గ్రామములో ఈనెల 6న ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయనున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ల రాకకై హై స్కూల్ నందు అన్ని పనులను దగ్గరుండి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి శనివారం పరిశీలించారు.



## ఉరుసు మహోత్సవానికి దేవినేని ఉమాకు ఆహ్వానం

### షాబుఖారి బాబా దర్గా మంచి ఆధ్యాత్మిక కేంద్రం



**జికొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజవర్గం కొండపల్లి ము న్సిపాలిటీలో 2025 జనవరిలో మూ డు రోజులపాటు 9, 10, 11తేదీలలో) జ రిగే కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వర రావుకు ఉర్సు మహోత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ కొండపల్లి దర్గా ఉరుసు మహోత్సవాలకు ప్రతి సంవత్సరం హాజరయ్యానని, చాలా బాగా ఉరుసు మహోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ఒక మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా కొండపల్లి దర్గాకు పేరు ఉందని, ఈ సంవత్సరం కూడా తప్పకుండా ఉరుసు మహోత్సవాలకు హాజరవుతానని కమిటీ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు ఎస్ఎం ఫైజాన్, మహమ్మద్ అప్సర్, షేక్ ముస్తఫా భాష, షమ్స్ తబరేజ్ తదితరులు పాల్గొన్నారు.

## జలధీశ్వరుని దర్శించిన ఏసీఎఫ్ శ్రీనివాసరెడ్డి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాలలో బాలపార్వతీ సమేత జలధీశ్వరస్వామి వారిని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ అసిస్టెంట్ కన్జర్వేషన్ ఆఫ్ ఫారెస్ట్( ఏసీఎఫ్) అధికారి ఆర్ శ్రీనివాసరెడ్డి -మల్లేశ్వరి దంపతులు కుటుంబ సమేతంగా శనివారం దర్శించారు. రుత్వికులు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయంలో శాస్త్రోక్తంగా విశేష పూజలు జరిపారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ జలధీశ్వర ఆలయం ప్రాచీన చరిత్రను గూర్చి సమగ్రంగా వారికి వివరించారు. వెంకట రామకృష్ణ స్వామి వారి జ్ఞాపిక తో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం బాల పార్వతి సమేత జలదీశ్వర స్వామి వారి దేవస్థానం చరిత్ర సంక్షిప్త పుస్తకాలను అందజేశారు.ఏ సీ ఎల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ప్రాచీన చారిత్రక ఆలయాలలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన ఘంటసాల లో అగస్త్య మహామునిచే ప్రతిష్ఠించబడి ఏకపీఠంపై వెల సిల్లిన బాల పార్వతి సమేత జలధీశ్వర స్వామి వారిని దర్శించేందుకు కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో నాగాయలంక డిఆర్ఓ శ్రీనివాసరావు, రుత్వికులు ఉమామహేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి లంక లితీష్ ఆర్థిక సహాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణంలో తెలుగుదేశం కార్యకర్త అయినటువంటి అట్లా శ్రీరాములు శనివారం అకాల మరణం చెందారు. సమాచారం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి, తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్నివేళలా సహాయ, సహకారంగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ తన సొంత నిధుల నుండి శ్రీరాములు కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారుఈ కార్యక్రమంలో దూరు బాలకృష్ణ, గంజి కృష్ణారెడ్డి, కరెడ్ల వెంకటనారాయణ, నూతక్కి సతీష్ బాబు,అట్లా కోటేశ్వరరావు,కారం వెంకటేశ్వరరావు, కొండపల్లి రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీటీపీఎస్ కాలుష్య నివారణకు ఐక్యంగా కృషిచేద్దాం..



## సాధ్యమైనంత వరకు బూడిద కాలుష్యాన్ని నివారించాం..

### ఏన్టీటీపీఎస్ సి.ఎస్.ఆర్ నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం

### శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీటీపిఎస్ కాలుష్య నివారణకు ఐకమత్యంగా కృషి చేద్దామని, ఇప్పటికే సాధ్యమైనంత వరకు బూడిద కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామంలో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టిటీపీఎస్ యాజమాన్యం శాసనసభ్యులు కృష్ణప్రసాదు కి ఘన స్వాగతం పలికింది. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, వైద్యులను వివిధ పరీక్షల గురించి వాకబు చేశారు. గ్రామ పెద్దలను, స్థానికులను పలకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ విద్యుత్తు నిత్యవసర వస్తువుగా మారిన నేటి తరుణంలో నిరంతర విద్యుత్ ఉత్పాదన ఆవశ్యమన్నారు. విద్యుత్తు ఉత్పాదనకు థర్మల్ పవర్ స్టేషన్లో నిర్వహణ ఎంతో కీలకమన్నారు. ఈ క్రమంలో సాధారణంగానే బూడిద వెలువడుతుందన్నారు. బూడిదను ఇక్కడి నుంచి తరలించడం తప్పదన్నారు. ఈ క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ బూడిద కాలుష్యం వెలువకుండా తరలిస్తున్నట్లు వెల్లడించారు. కాలుష్య నివారణకు విస్తృతంగా చెట్లు నాటడం కూడా ముఖ్యమన్నారు. ఇప్పటికే అనధికారిక ఉన్న బూడిద నిల్వలను తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్టీటీపీఎస్ నుంచి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 4 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారన్నారు.

వీటిని అత్యంత కాలుష్య ప్రభావిత ప్రాంతమైన ఖాజీమాన్యంలో అభివృద్ధి పనులకు రూ. 3కోట్లు, మరో రెండు స్మశాన వాటికల అభివృద్ధికి రూ. 1 కోటి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎన్టీటీపీఎస్ నుంచి రావలసిన సి.ఎస్.ఆర్ నిధులను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి నెలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీపై అందిస్తున్న సోలార్ విద్యుత్తును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సాయాన్ని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో శనివారం వెలగలేరు గ్రామానికి వెళ్లి తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు, పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, లు గ్రామ నాయకులతో కలసి అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి, జి కొండూరు మండలం,వెలగలేరు, గ్రామము లో ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స లు చేయించుకున్నారు వారి వైద్య చికిత్స కు సంబంధించి ఆర్థిక సహాయం మంజూరు చేయాలని గౌరవ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి గ్రామ నాయకులు తీసుకురాగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ వెంటనే స్పందించి సత్వరమే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎం ఆర్ ఎఫ్) నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించారుషేక్ రబ్బాని రూ.41,174లు చల్లగుండ్ల వెంకటేశ్వరరావు రూ 81, 000 లు చల్లగుండ్ల సాంబశివరావురూ 90, 000లు లు సాయం చెక్కుల రూపంలో మంజూరు కాగా వెలగలేరు,గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. చెక్కుతోపాటు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖను కూడా గ్రామ నాయకులతో కలిసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచినేని రాజశేఖర్, చనుమోలు శ్రీనివాసరావు, డి ఎల్ నారాయణ, అనుమోలు నాగేశ్వరరావు, చనుమోలు ప్రభాకర్, చనుమోలు శివ కోటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, చనుమోలు శేషగిరిరావు, మద్దుల నాగమల్లేశ్వరరావు,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యలకు శుభాకాంక్షలు తెలియజేసిన కాకతీయ అపోలో విద్యాసంస్థలు



**నందిగామ, జనవరి 4, మేజర్ న్యూస్:** తాతయ్య, నానమ్మ, అమ్మమ్మలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు కాకతీయ అపోలో విద్యాసంస్థలు విద్యార్థులు అందజేశారు. విద్యా సంస్థల ప్రిన్సిపాల్ కాపా రవీంద్రనాథ్ పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ విద్యార్థులలో తాత,నానమ్మ,అమ్మమ్మల పట్ల ప్రేమాభిమానాలు పెంచాలి అనే ఉద్దేశంతో కాకతీయ అపోలో విద్యాసంస్థలు గత కొన్ని సంవత్సరాల నుండి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ వారి గ్రాండ్ పేరెంట్స్ కు ఉత్తరాలు వ్రాయటం జరుగుతుంది. వారి బాగోగులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకుంటున్నారు. మను మలు, మనుమరాలు తమ తాత,నాయనమ్మ, అమ్మమ్మలను సంక్రాంతి సెలవులకు వారి ఇంటికి ఆహ్వానించి వారితో ఈ సెలవులు గడపాలని ఉత్తరాలు రాయటం జరిగింది. మరికొందరు పల్లెలకు వెళ్లి వారి పెద్దలతో గడపాలని మీరు వచ్చి తీసుకు వెళ్ళమని కాంక్షిస్తూ ఉత్తరాలు రాస్తున్నారు. పిల్లలు రాసిన కార్డులు చూసి పెద్దలు చాలా ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. కార్డులు,కవర్లు రాసే వారే కనుమరుగైన ఇలాంటి రోజులలో మనుమ సంతానం రాసిన ఉత్తరాన్ని ఎంతో ప్రేమగా చూసుకుంటున్నారు. ఆ కార్యక్రమంలో దిగిన ఫోటోలను వారు అపురూపంగా చూసుకుంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, తాతా, నాయనమ్మలు చాలా ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థను నిలబెట్టే ప్రయత్నం ఈ విద్యాసంస్థ చేస్తుంది. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నా ఊర్ల నుండి పెద్దలు రావడం కొడుకు – కోడలు, కూతురు –అల్లుడుతో కలిసి కొద్దిరోజులు గడపడం చాలా బావుందని ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాకతీయ – అపోలో విద్యాసంస్థల నిర్వాహకులు అయిన కాపా రవీంద్రనాథ్, భారతి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలియజేశారు.



# ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకం

### ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**కంచికచర్ల జనవరి 4 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమని విప్, నంది గామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 475ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉచిత భోజన పథకం అమలు జరుగుతుందని తెలిపారు. పథకం అమలుకు ప్రభుత్వం రూ. 29. 39 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. మొత్తం 11,028 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84కోట్లు కేటాయిస్తూ సర్కార్ ఉత్తర్వులలో పేర్కొందనీ తెలియజేశారు. అనంతరం పరీక్షల్లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీ జాహ్నవి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు,గుత్తారత్నం,పట్టణ పార్టీ అధ్యక్షుడు,వేమా వెంకటరావు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం ప్రారంభం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ఖమ్మంపాడు జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారంగా నాణ్యత ప్రమాణాలతో వడ్డించాలని అధ్యాపకులకు సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు భవిష్యత్తులో చదివే డిగ్రీ కోర్సులకు సంబంధించిన సబ్జెక్టు పునాది ఇంటర్మీడియట్ తరగతుల్లో ఉంటుందని కనుక విద్యార్థులు తగిన శ్రద్ధ వహించి చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా విద్య నేర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఝాన్సీ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి భూక్యా గనియా, టిడిపి నాయకులు డేవిడ్ రాజు, బి నాగేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999